## క్లుప్తంగా

### సోమన్నకు శుభాకాంక్షలు

దేవరుప్పుల: ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న బీఆర్‌ఎస్‌లో చేరుతున్న క్రమంలో పెద్దమడూరుకు చెందిన ప్రముఖ వ్యాపారి, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం హైదరాబాద్‌లో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ఆధ్వర్యంలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ క్రమంలో సోమన్న పార్టీలో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు.

### ప్రశంసపత్రాల ప్రదానం



జనగామ: పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో సంస్థాన్ ఆధ్వర్యంలో మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం విద్యార్థులు నృత్యప్రదర్శనలు ఇచ్చి ప్రతిభ కనబర్చగా నిర్వాహకులు జ్ఞాపికలతోపాటు ప్రశంసపత్రాలు అందజేశారు. ఆలయ పూజారి పాలకుర్తి కోదండరామశర్మ, మాస్టర్ పులిగిల్ల సుఖేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.

### భూమి పూజ

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: మండలంలోని ముత్తారంలో ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి మంత్రి దయాకర్‌రావు ఆదివారం భూమిపూజ చేశారు. అలాగే పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద మంత్రి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**పరామర్శ**

విస్నూరు గ్రామానికి చెందిన కమలాకర్‌రావు తెలంగాణ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం కమలాకర్‌రావు చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యును పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి మంత్రి పరామర్శించారు.

### ఆర్థికసాయం

నర్మెట: మండలకేంద్రానికి చెందిన ముడికె కొమురయ్య (78), గోపగోని అనసూర్య (72), ఎండీ.రజియాబేగం(42) శని, ఆదివారంలలో అనారోగ్యంతో మృతిచెందారు. కాగా, స్థానిక సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు కళ్యాణం మురళి, వార్డు సభ్యులు కన్నెబోయిన అంజయ్య, కుమార్, ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మృతి



బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లవరం రమేష్‌రెడ్డి (70) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కేసిరెడ్డిపల్లికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు నాగపురి రాజలింగం గౌడ్, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనుకయ్య, మల్లవరం అరవింద్‌రెడ్డి ఉన్నారు.

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు..**

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కంచనపల్లి పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య ఆదివారం పార్టీ నాయకులతో కలిసి ఖిలాషాపూర్ చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

### గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

కొడకండ్ల: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన ఆదివారం గిర్నితండా వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గిర్నితండాకు చెందిన ఎస్‌కే.అలీ చికెన్ సెంటర్ నడుపుకొంటూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. తెల్లవారుజామున వాకింగ్ చేస్తుండగా జనగామ నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లడంతో అలీకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్‌లో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తరలించారు.



జనగామ: 27వార్డులో పూజ చేస్తున్న కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్త, భక్తులు



నర్మెట: వెల్దండలో పూజ చేస్తున్న బేజాడి బీరప్ప తదితరులు



రఘునాథపల్లిలో.. జెడ్పీటీసీ అజయ్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుమార్‌గౌడ్



పాలకుర్తి: వల్మిడిలో అన్నం వడ్డిస్తున్న ఉషాదయాకర్‌రావు

# కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

గణపతి నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నారు. ఆదివారం గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: వీవర్స్‌కాలనీలో పూజ చేస్తున్న బీజేపీ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్



జనగామ: జ్యోతినగర్ కాలనీ కమిటీ అధ్యక్షుడు సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో పూజలు



జనగామ: వాసవీకాలనీ ఫేస్-2లో పూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమునలింగయ్య తదితరులు



జనగామ: బాలాజీనగర్ ఎల్లమ్మ ఆలయం వద్ద సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్: అన్నదానం కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు



బచ్చన్నపేట: అన్నదానం చేస్తున్న కేబీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



దేవరుప్పుల: నీర్మాలలో పూజ చేస్తున్న భక్తులు



చిల్పూరు: మల్కాపూర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

### రక్తదానం అభినందనీయం



జనగామ: ఆధ్యాత్మిక చింతన కోసం ఆదిదేవుడిని కొలిచే ఉత్సవాల్లో రక్తదానం చేయడం అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు అన్నారు. ఆదివారం పట్టణంలోని జయశంకర్ కాలనీ 11వ వార్డులో వినూత్నంగా గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా యువత స్పందించి 52 యూనిట్లు రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ యువతకు ప్రశంసపత్రాలు అందజేశారు.

### మహిళలకు ముగ్గుల పోటీ



స్టేషన్‌ఘన్‌పూర్: అంతర్జాతీయ కుమార్తెల దినోత్సవం సందర్భంగా మండలంలోని శివునిపల్లిలో ఆదిత్య ఐటీఐ కళాశాల సమీపాన ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపం వద్ద బైరి శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీల్లో 30 మంది మహిళలు పాల్గొనగా ఉత్తమంగా ముగ్గులు వేసిన వారికి చీరలు బహుమతిగా అందజేశారు. బైరి కుమారి, శెనబోయిన కల్యాణినాగేష్, ఐత అనిత, పాలకుర్తి కావ్య, పింగిలి సబిత, కంచు సాయి తదితరులు ఉన్నారు.

### పరిశుభ్రతతోనే ఆరోగ్యం



జనగామ రూరల్: శ్రమదానం చేస్తున్న కళింగరాజు



చిల్పూరు: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీఓ తదితరులు

జనగామ రూరల్: తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని శామీర్‌పేటలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీపీఓ రంగాచారి, ఎంపీడీఓ హసీం, ఎంపీఓ సంపత్‌కుమార్, భిక్షపతి, అనిల్ పాల్గొన్నారు.

**'స్వచ్ఛతా హీ సేవా'పై అవగాహన**

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, ఉపాధిహామీ ఏపీఓ మోహన్‌రావు స్వచ్ఛత కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేశారు. పంచాయతీ కార్యదర్శి అజీజ్‌పాషా, అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. వంగాలపల్లిలో సర్పంచ్ అరూరిప్రణీతప్రదీప్, సుధాకర్ పాల్గొన్నారు.

**డబుల్‌బెడ్రూం ఇళ్ల వద్ద శ్రమదానం**

కొడకండ్ల: మండలకేంద్రంలోని డబుల్‌బెడ్రూం ఇళ్ల వద్ద ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఇళ్ల పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించి నేలను చదును చేశారు. సర్పంచ్ పసునూరి మదుసూధన్, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### 'ఎమ్మెల్యే రాజయ్యకే టికెట్ ఇవ్వాలి'



మాట్లాడుతున్న మారపాక రవి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ టికెట్, బీఫారం స్థానికుడు, దళితుడైన ఎమ్మెల్యే రాజయ్యకే అందించాలని, ఈ విషయమై పార్టీ అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోవాలని జెడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి కోరారు. మండలంలోని తాటికొండలో ఆదిజాంబవ విగ్రహ నిర్మాణ పనులను విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించి మాట్లాడారు. కేసీఆర్‌కు వీరవిధేయుడిగా రాజయ్య పనిచేశారని, పార్టీ అధిష్టానంపై తమకు విశ్వాసం ఉందని, ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ బీఫారం రాజయ్యకు ఇస్తారనే నమ్మకం ఉందన్నారు. రాజన్న కోసం చివరివరకు ప్రయత్నాలు చేస్తామని, ఏది ఏమైనా రాజయ్య ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఆయన నాయకత్వంలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. ఉపసర్పంచ్ మారపాక రాములు, విగ్రహ కమిటీ చైర్మన్ మారపాక శేఖర్, మారపాక ఏలియా, బాబు, ఎల్లస్వామి, రాజారాం, అనంతపురం యాదయ్య, రాంచందర్, సంపత్, యుగేందర్, అశోక్, ఏలియా, శ్రీను, సమ్మయ్య, కృష్ణ, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలి



కొడకండ్ల: కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ తదితరులు

దేవరుప్పుల: ప్రత్యేక తెలంగాణ ఇచ్చి స్వపరిపాలనకు దోహదపడిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ధర్మాపురంకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధన పేరిట అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. కాగా, శనివారం లక్ష్మణ్‌తండాలో గ్రామ మాజీ అధ్యక్షుడు దస్రూనాయక్ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో చేరగా తిరిగి ఆదివారం కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం.

**కాంగ్రెస్‌లో చేరిక**

కొడకండ్ల: పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని, రోజురోజుకు కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. ఆదివారం రంగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సోమయ్య, అయిలయ్య, సోమయ్య, భిక్షం, ఉప్పలయ్యతోపాటు తదితరులు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**రేగుల గ్రామ కమిటీ ఎన్నిక**

రేగులతండా గ్రామ కాంగ్రెస్ కమిటీని సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా మురళీ, ప్రధాన కార్యదర్శిగా జయరామ్, కోశాధికారిగా సోమన్న, సహాయ కార్యదర్శిగా భీమానాయక్, రెడ్యాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమనర్సయ్య, రాజేష్‌నాయక్, మహేందర్, యాకన్న, వంశీకృష్ణ, భిక్షపతి, అంజయ్య, అయిలయ్య, శివ, సోమయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### కడియం శ్రీహరిని కలిసిన నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, వార్డు సభ్యుడు లింగనబోయిన శ్రీను ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి చెందిన గొడిశాల శోభ కుమార్తె కీర్తనకు సీఎం సహాయనిధి అందించాలని కోరారు. ఇందుకు కడియం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గట్ల కొండల్‌రెడ్డి, పల్లె రవి, మంద రాజేందర్, సట్ల రాములు, జిట్టబోయిన రవి, గొడిశాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### మాదిగలను దగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ నేతలు, కేంద్ర ప్రభుత్వం మాదిగలు, మాదిగ ఉపకులాలను ఎస్సీ వర్గీకరణ విషయంలో దగా చేస్తుందని ఎన్‌ఎమ్మార్పీఎస్ (నేషనల్ మాదిగ రాజకీయ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్ రమేష్‌కుమార్ మాదిగ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రగల్భాలు పలికిన నేతలు మోసపూరిత మాటలతో పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్‌ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గోల శోభన్‌బాబు, ఉపాధ్యక్షుడు గాదెపాక నాగరాజు, ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంఛార్జీ. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి, తాటికాయల చిరంజీవి, విల్సన్, సురేష్, చందర్, సంపత్, రాజు, కుమార్, అనీల్, తాళ్లపెల్లి నాగరాజు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో రాధాష్టమి తిథి వేడుకలు



జనగామ రూరల్: పట్టణంలోని గీతా ఆశ్రమంలో ఇస్కాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో రాధాష్టమి తిథి ఆవిర్భావ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఇస్కాన్ ప్రతినిధి పండిట్ దాస్, సనాతన దాస్ చే భక్తులు హరినామ సంకీర్తనలతో భజనలు, నృత్యాలు చేశారు. కొయ్యడ యాదగిరి, రమేష్, హరికృష్ణ, పోకల విజయ్‌కుమార్, గుజ్జుల కుమారస్వామి, రామకృష్ణ, బాలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి



నర్మెట: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ



కొడకండ్ల: మాట్లాడుతున్న కేవీఆర్

నర్మెట: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయని, సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని ఎంపీపీ తేజావత్ గోవర్దన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొమ్మకూర్‌లో నియోజక అభివృద్ధి నిధులు రూ. 10 లక్షలతో తలపెట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ బానోత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆదివారం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రావుల నరేందర్, అంగోత్ మోతీలాల్, సుధాకర్, ఇట్టబోయిన సురేష్, బేజాడి మధు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ**

కొడకండ్ల: సీఎం కేసీఆర్ పాలన పట్ల ప్రజల్లో ఎనలేని ఆదరణ లభిస్తుందని త్వరలో జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపొంది ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ భానుకిరణ్‌లు అన్నారు. ఆదివారం గిర్నితండా, మైదంచెరువుతండా, రామేశ్వరం, రామవరం, హక్యాతండాల్లో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మంత్రి దయాకర్‌రావుకు భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎంపీపీ జ్యోతి,ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ రాము, వెంకటేశ్వర్‌రావు, సోమరాములు, సత్యనారాయణ, అమరేందర్‌రెడ్డి, అభిమన్‌గాంధీనాయక్, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

### చట్టపరంగా న్యాయం జరుగుతుంది



మాట్లాడుతున్న బాధిత మహిళలు

జనగామ రూరల్: పట్టణంలోని గుండ్లగడ్డ ప్రాంతంలో రెండు రోజుల క్రితం కొంతమంది ఆకతాయిలు వచ్చి మహిళలు, బాలికలను ఇబ్బంది పెట్టిన విషయం విధితమే. దీనిపై వారిపై కేసు కూడా నమోదు చేశారు. కాగా, ఆదివారం బాధితులు మాట్లాడుతూ తమను ఇబ్బందికి గురిచేసిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్య తీసుకున్నారని తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు. విషయాన్ని ఇంతటితో ఆపివేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా అందరు ఐక్యంగా కులమతాలకు అతీతంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.

**నేటి బంద్ రద్దు**

గుండ్లగడ్డలో చోటుచేసుకున్న ఘటనకు నిరసనగా సోమవారం బంద్ పాటిస్తామని మొదట ప్రకటించినా బాధితులకు న్యాయం జరగడంతో బంద్‌ను రద్దు చేస్తున్నట్లు జనగామ చాంబర్ ఆఫ్ కామర్స్ స్పష్టం చేసింది. కాగా, బాధితులకు న్యాయం దక్కింది కావున పట్టణ బంద్ ఎందుకని, కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని మాల మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి కుమార్ కోరారు.

### బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

జఫర్‌గఢ్: బీజేపీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ బృందంతో కలిసి ఆయన రామాలయంలో ఆదివారం ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనన్నారు. ఈ రెండు పార్టీలు పూర్తిగా కుటుంబ పార్టీలన్నారు. ఈ పార్టీల వల్ల ప్రజలకు ఏమాత్రం మేలు జరగదన్నారు. ప్రజలు ఈ సారి బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు తొటి సురేష్‌గౌడ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతిగౌడ్, నాగేష్‌గౌడ్, యాకస్వామి, గాదెపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నియామకం



కార్తీక్

జనగామ రూరల్: చాకలి ఐలమ్మ జయంతి వేడుకల వైస్ చైర్మన్‌గా జిల్లాకు చెందిన మైలారం కార్తీక్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మంత్రి కేటీఆర్‌కు కార్తీక్ కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షిప్త సమాచారం

**బీరప్పగుడి నిర్మాణానికి విరాళం**



నర్మెట: మండలంలోని మచ్చుపహాడ్‌లో కుర్మసంఘం ఆధ్వర్యంలో శ్రీబీరప్ప దేవాలయ నిర్మాణం చేపట్టారు. కాగా, బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాల కోఆర్డినేటర్, జిల్లా నాయకుడు పెద్దిరాజిరెడ్డి తనవంతుగా రూ. లక్ష కుల సంఘం పెద్దలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు పెద్దిరాజిరెడ్డిని శాలువాతో సత్కరించారు.

**సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు బాసట**

దేవరుప్పుల: నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి బాసటగా నిలుస్తుందని ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ అన్నారు. ఆదివారం కామారెడ్డిగూడెంలో మంత్రి దయాకర్ రావు సహకారంతో లబ్ధిదారుడు మల్లేష్‌కు మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఉపసర్పంచ్ మరాటి కృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు మొలుగురి రమేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, బిల్లా యాదవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన. గిరి యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మైక్ సెట్ బహూకరణ**



దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన ఆదర్శ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆ కమిటీ సభ్యులకు బీఆర్‌ఎస్ నాయకుడు ఏల సోమసుందర్ మైక్ సెట్ (సౌండ్ సిస్టం) బహూకరించారు. ఈ సందర్భంగా ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు ఏల సోమసుందర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు నాతి శ్రీను, అంబాల యాకన్న, నడిదె రాజు, పలుసం వెంకటేష్, కారుపోతుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**మద్యం తాగి వాహనాలు నడుపొద్దు**

బచ్చన్నపేట: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్సై కంకల సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, అవసరమైతే వాహనాలను పక్కకు నిలిపి మాట్లాడాలన్నారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ బధే రాజు, కానిస్టేబుళ్లు అనిల్‌కుమార్, జమాల్, రాకేష్ పాల్గొన్నారు.